'పెండింగ్ కేసుల తగ్గింపునకు నూతన కోర్టులు'

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ

హుజూర్‌నగర్, ఏప్రిల్ 17: న్యాయస్థానాల పరిధిలోని పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడానికే నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి రాధారాణి అన్నారు. హుజూర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం ఆమె వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 8 వేల కేసులు పెండింగ్‌లో ఉండగా, కేవలం ఒక్క హుజూర్‌నగర్ పరిధిలోనే 8,500 కేసులు పెండింగ్‌లో ఉండడం ఆశ్చర్యం కలిగించిందని తెలిపారు. త్వరలో నూతన కోర్టుకు జడ్జిని నియమిస్తామని వివరించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ మాట్లాడుతూ చింతలపాలెం, పాలకవీడు, మఠంపల్లి, మేళ్లచెర్వు మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 3,067 కేసులను నూతన కోర్టుకు కేటాయించామని, వాటిని కొత్త కోర్టులో విచారించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, సురేశ్, పర్వీన్‌కౌసర్, సీఐ చరమందరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, న్యాయవ్యాదులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి శ్రీవాణి

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 17: మహనీయులు చూపిన బాటలో నడిస్తేనే మంచి సమాజం రూపకల్పన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి పి.శ్రీవాణి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అభినవ ఛారిటబుల్ ట్రస్ట్, ఆత్మకూర్.ఎస్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ మనోహర్‌శర్మ, ఎంపీడీఓ హసీం, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపెల్లి లింగయ్యయాదవ్, జనరల్ సెక్రటరీ సుంకరబోయిన రాజుయాదవ్, గుంటూరు మధు, అల్లంనేని వెంకటేశ్వర్‌రావు, నల్లపాటి మమత, బి.విష్ణుస్వరూప్, ఎలిజర్ల సురేశ్, సప్పిడి భాస్కర్, గోపి రత్తయ్య, మంజుల, వత్సవాయి లలిత, పెండెం వాణి, జ్యోతి, కీత పద్మజ, బాషానాయక్, ఉదయ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

వెంపటిలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, ఏప్రిల్ 17: వరంగల్ జిల్లాలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు.మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, భిక్షం, సతీశ్, తునికి లక్ష్మి, పరుశురాములు, సోమయ్య, నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి'

మేళ్లచెర్వు, ఏప్రిల్ 17: వరంగల్ జిల్లాలో ఈ నెల 27వ తేదీన జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గాడ్దుల లింగరాజు, మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, నాయకులు బత్తుల విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, బత్తుల విజయ్, మహేశ్వరం మల్లికార్జున్, ఉప్పుల వీరుయాదవ్, మూరగుండ్ల సైదులు, రేసు వెంకటేశ్వర్లు, మహేశ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

చిలుకూరులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరు, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అల్సకాని జనార్ధన్, బీఆర్ఎస్ గ్రామశాఖ కార్యదర్శి అల్లీ ఉపేందర్, నాయకులు షేక్ పాషా, అమరగాని లింగరాజు, మాదారపు శ్రీను, బెల్లంకొండ వేలాద్రి, నర్సయ్య, సైదులు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం'

నేరేడుచర్ల, ఏప్రిల్ 17: పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. పోషణ పక్షోత్సవంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 5 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువ కలిగిన ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాలపై బాలింతలు, గర్భిణులకు గురువారం అవగాహన కల్పించారు. అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త గురవమ్మ, అంగన్‌వాడీ టీచర్ ఉపేంద్ర, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండల పరిధిలోని గుండెపురి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ ఖైరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 838 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
LANKELA RAVINDER REDDY & Others ...Opponents
NOTICE
To,
O-4 LANKELA KRISHNA REDDY,
S/o.Satyanarayana Reddy,
R/o.H.No.
Madhira Krishna Reddy Road,
Bhavani Nagar,
Kodad,
Suryapet Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

పెద్దగట్టులో కొబ్బరికాయల విక్రయానికి ముగిసిన వేలం

చివ్వెంల, ఏప్రిల్ 17: పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయల విక్రయానికి గానూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఏడుగురు పోటీ పడగా చివ్వెంల మండలంలోని వట్టిఖమ్మంపహాడ్‌కు చెందిన మున్నా సైదులు రూ.2.35 లక్షలకు విక్రయ హక్కును పొందారు. ఈ నెల 20 నుంచి 2027లో జరుగనున్న జాతర దిష్టి పూజా కార్యక్రమం ముందు రోజు వరకు కొబ్బరికాయలు అమ్ముకొనే హక్కును పొందారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి వెంకటనారాయణ, ఈఓ కుశలయ్య తదితరులు పాల్గొన్నారు.

'భూ భారతి'తో రైతుల సమస్యల పరిష్కారం

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గరిడేపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నేరేడుచర్ల/గరిడేపల్లి, ఏప్రిల్ 17: ఎన్నో ఏండ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. భూ భారతి చట్టంపై నేరేడుచర్లలోని ఎస్ఆర్ ప్రైడ్‌లో, గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టం ద్వారా సమస్య తీవ్రతను బట్టి తాసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించుకోవచ్చని వివరించారు. అతి త్వరలో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి(జీపీఓ)ని నియమించబోతున్నామని తెలిపారు. ఏప్రిల్ 14న ప్రారంభమైన భూ భారతి చట్టం తొలుత జిల్లాలో 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద అమలవుతుందని, జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం, పౌతి అమలు చేసేటప్పుడు గ్రామంలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చన్నారు. డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో ప్రతి రైతుకు 1బీ అందజేస్తామని, ఏమైనా తప్పులు ఉంటే సరిజేస్తామని తెలిపారు. భూ భారతి చట్టంపై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు 23 మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తాసీల్దార్లు సైదులు, కవిత, నాగార్జునరెడ్డి, కమలాకర్, మంగ, జ్యోతి, సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, గరిడేపల్లి మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్, ఏపీఎం నాగేందర్, ఏఓ జావీద్, డిప్యూటీ తాసీల్దార్ మౌనిక, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

హుజూర్‌నగర్, ఏప్రిల్ 17: హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని ప్రభుత్వం గురువారం ప్రకటించింది. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా రాధికఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, వైస్ చైర్‌పర్సన్‌గా ఆదూరి ప్రవంతిని నియమించారు. అదేవిధంగా 16 మంది కమిటీ సభ్యులు నియమితులయ్యారు. వీరు రెండేండ్ల పాటు బాధ్యతలు నిర్వహించనున్నారు.

డీ సిల్ట్ పనులు ప్రారంభం

డీ సిల్ట్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 17 : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వర్షపు నీరు నిల్వ ఉండకుండా పట్టణంలోని పెద్ద మురికి కాల్వలు, నాలాల్లో సీల్ట్‌ను తొలగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద డీ సిల్ట్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : సీఐ

కోదాడ రూరల్, ఏప్రిల్ 17: విద్యార్థులు, యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని ఏఆర్ డీఎస్పీ చారి, కోదాడ పట్టణ సీఐ శివశంకర్‌నాయక్ అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని 20, 28, 34, 35 వార్డుల్లో బుధవారం రాత్రి నిర్వహించిన ప్రజా భరోసా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలు చట్టాలకు లోబడి నడుచుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జి పోలీసులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వీఓఏల విచారణ

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 17: మండల పరిధిలోని నెమ్మికల్ రెండో సంఘ బంధం లావాదేవీల్లో తేడాలు వచ్చాయన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు గురువారం విచారణ చేపట్టారు. స్థానిక సంఘ బంధాల మహిళల ఫిర్యాదు మేరకు వీఓఏలను విచారించారు. సంఘ బంధం గ్రూపుల సభ్యులు చెల్లించిన డబ్బులను సరైన సమయంలో చెల్లించడంలో జాప్యం జరిగింది తప్ప తేడాలు ఏం లేవని అధికారులు తేల్చారు. కార్యక్రమంలో డీపీఎం రత్తయ్య, సీసీ చందు, స్త్రీ శక్తి మేనేజర్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

మేళ్లచెర్వు, ఏప్రిల్ 17: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మై హోం ఇండస్ట్రీస్ ఆవరణలో హుజూర్‌నగర్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై కార్మికులు, ఉద్యోగులకు గురువారం అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ నష్టం జరుగకుండా ఎలా స్పందించాలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, పరిశ్రమ అగ్నిమాపక అధికారి లక్ష్మయ్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 17: మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒకరోజు జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని పలు కూడళ్లలో వాహనాల తనిఖీ చేస్తుండగా మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒకరిని న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చగా ఒక రోజు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

చిలుకూరు, ఏప్రిల్ 17: వచ్చే నెల 14వ తేదీలోపు జిల్లాలో వంద శాతం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని జిల్లా ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి రవిప్రసాద్ తెలిపారు. గురువారం చిలుకూరులోని పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా పశువులను టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ పెంటయ్య, మండల పశువైద్యాధికారి వీరారెడ్డి, శ్రీవాణి, శ్రీనివాస్, సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని తుమ్మయ్యగడ్డలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. పశువైద్యాధికారి బి.రవినాయక్, సిబ్బంది రజిత, ఉపేందర్, అజహర్, గోపాలమిత్రలు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల పశు వైద్యాధికారి నరేశ్ మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

'పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి'

మోతె: సిరికొండలో బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నూతనకల్: కొత్తతండాలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మోతె, ఏప్రిల్ 17: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

మద్దిరాల: మండలంలోని ముకుందాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి కాట్ల రవికుమార్, ఉపాధ్యాయులు రోచిష్ణుకుమార్, నగేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, రేపాక లింగయ్య, బుస్సా వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతనకల్: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కొత్తతండా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సృజనకుమార్ అన్నారు. గ్రామంలో గురువారం నిర్వహించిన బడిబాట ర్యాలీలో ఆయన మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో సీఆర్పీ కనకం రవీందర్, ఉపాధ్యాయుడు వంశీరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

భూభారతిపై 19న అవగాహన సదస్సు

తిరుమలగిరి, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ హరిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరవుతారని వివరించారు. రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉదయం 9 గంటలకు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

నాగారం: ఈ నెల 19న ఫణిగిరి గ్రామంలోని ఆనంద గార్డెన్‌లో కలెక్టర్ పర్యవేక్షణలో భూభారతి చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తాసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతున్నారని తెలిపారు. రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

23న పాలకవీడు మండలంలో..

పాలకవీడు: భూభారతి చట్టంపై ఈ నెల 23న మండలంలోని గుడుగుంట్లపాలెం రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి తాసీల్దార్ కమలాకర్ తెలిపారు.

టోల్ మినహాయింపు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

నేరేడుచర్ల, ఏప్రిల్ 17: నేరేడుచర్ల మండల పరిధిలోని చిల్లేపల్లి టోల్‌గేట్ వద్ద స్థానికులకు టోల్ రుసుం రద్దు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నేరేడుచర్లకు విచ్చేసిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు స్థానికులు వినతి పత్రం అందజేశారు. గతంలో ఉన్న టోల్‌గేట్ యాజమాన్యం స్థానికులకు ఉచిత రాకపోకల సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల లాధ్యక్షుడు కొనతం చిన్నవెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సామాజిక కార్యకర్త యారవ సురేశ్ తదితరులు ఉన్నారు.

'కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలి'

నేరేడుచర్ల, ఏప్రిల్ 17: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేశ్ కోరారు. నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేరేడుచర్లలో మే 1న నిర్వహించే కార్మికుల దినోత్సవంలో వ్యవసాయ కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కందగట్ల అనంతప్రకాశ్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మొగిలిచర్ల రుద్రమ్మ, ఆనంగంటి మీనయ్య, సట్టు వెంకన్న, దోరేపల్లి వెంకటేశ్వర్లు, వాసా సంపత్, హఫీజ్, గుర్రం ఏసు, సట్టు శ్రీను పాల్గొన్నారు.

మునగాలలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మునగాల, ఏప్రిల్ 17: మండల కేంద్రం మునగాలలో వరి పొలంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం.. మునగాలకు చెందిన తూముల వీరస్వామి గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమిలో పొలం కోస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. చనిపోయిన వ్యక్తి వయస్సు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని, జీన్స్ ప్యాంటు, టీ షర్ట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం మునగాలలో వచ్చిన గాలివానకు పొలంలో విద్యుత్ వైర్లు తెగి కింద పడిపోయాయని, అవి తగిలి విద్యుత్ షాక్‌తో మృతిచెంది ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. వివరాలకు 87126 86048, 87126 86011 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

తుంగతుర్తి, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆర్డీఓ వేణుమాధవరావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థినుల రిజిస్టర్‌లో వివరాలతో పాటు స్టాక్ రిజిస్టర్‌లో కొంత వ్యత్యాసం ఉందని, పూర్తి విచారణ జరిపి తగిన చర్యల నిమిత్తం కలెక్టర్‌కు నివేదికను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ దయానందం పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోదాడ టౌన్, ఏప్రిల్ 17: సూర్యాపేటలో న్యాయవాది కిశోర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, న్యాయవాది కిశోర్‌పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరీముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీమ్, అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నడిగూడెం, ఏప్రిల్ 17: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గురువారం నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో డీఎస్పీ పాల్గొని మాట్లాడారు. జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్లీ సరిదిద్దుకోవడం కష్టమవుతుందన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జీవితాంతం శిక్ష అనుభవించాల్సి వస్తుందని పేర్కొన్నారు. మూఢ నమ్మకాలను వీడనాడాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ అజయ్‌కుమార్, సిబ్బంది చలపతి, భిక్షపతి, సతీశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 17: కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం ప్